క్లుప్తంగా

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జోగిపేట(అందోల్): అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట కేంద్రంలో రూ.137.78 కోట్ల నిధులకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున సభను నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అభివృద్ధి పను లకు సంబంధించిన కరపత్రాన్ని తయారుచేసి అందోలు మండలంలోని గ్రామాలతో పాటు జోగిపేట పట్టణంలోని వ్యాపారస్తులకు, ఇం టింటా కరపత్రాలను పంపిణీ చేశారు. రెండు మాసాల్లోనే రూ.200 కోట్లకు పైగా నిధుల మంజూరుకు సంబంధించిన ఉత్తర్వులను మంజూరు చేయించారు. రూ. 80 కోట్లతో మం జీరానదిపై వంతెన నిర్మాణంతో పాటు జోగిపేట నుంచి అక్షమర్రి వరకు రోడ్డు నిర్మాణం ఇరువైపులా గ్రామాలు అనుసం ధానం వల్ల చిలప్‌చెడ్, హత్నూర, కొడిపల్లి మండలాల్లోని సుమారు 60 గ్రామాల ప్రయా ణికులకు ప్రయాణ దూరం తగ్గే అవకాశం ఉం ది. సభకు సుమారుగా 5వేల మందిని తరలిం చేలా ప్రణాళికలు చేశారు.

రథయాత్ర కరపత్రం ఆవిష్కరణ

ఝరాసంగం(జహీరాబాద్): ఆధ్యాత్మిక క్షేత్ర మైన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ 45వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే రథయాత్ర (పాదయాత్రపల్లకీ సేవ) కరప త్రాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ, ఆశ్రమ పీఠాధిపతితో కలిసి బుధవారం ఆవి ష్కరించారు. నారాయణఖేడ్ నియోజకవర్గం లోని బెల్లాపూర్ నుంచి మండల పరిధిలోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమం వరకు ఏడు రోజుల పాటు నిర్వహించనున్న రథయాత్రను విజయవంతం చేయాలని ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ తెలిపారు.

పెన్షన్లు మంజూరు చేయండి

సంగారెడ్డి టౌన్: అర్హులైన కల్లుగీత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్నగౌడ్ అన్నారు. ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.15 కోట్లు విడుదల చేయడం హర్షనీయమన్నారు. భవిష్యత్‌లో కల్లుగీత వృత్తి సంక్షేమం కోసం కార్మికుల ఉపాధి కోసం బడ్జెట్‌లో రూ.5000 కోట్లు కేటా యించాలని ప్రభుత్వాన్ని కోరారు. కల్లుగీత సొసైటీలకు సబ్సిడీలు కల్పించి ఆదుకోవాల న్నారు. ఈత, తాటి చెట్ల పెంపకానికి 560 జీవో ప్రకారం 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని తెలిపారు. సంగారెడ్డిలో గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చేయాలని కోరారు. సమా వేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అంజన్నగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు సన్మానం

నారాయణఖేడ్: రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన సయ్యద్ అజ్మతుల్లా హుస్సే న్‌ను హైదరాబాద్‌లోని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సోదరుడైన మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ సుధాకర్‌రెడ్డి చిన్ననాటి స్నేహితులు.. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తన స్నేహితుడికి పదవి లభించ డంతో హర్షం వ్యక్తం చేశారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు



ప్రహరీని కూల్చివేయిస్తున్న అధికారులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): చెరువు శిఖం(ఎఫ్‌టీఎల్)పరిధిలో నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీ ల్దార్ సంగ్రామ్‌రెడ్డి హెచ్చరించారు. తెల్లాపూర్ పరిధిలోని మేళ్ల చెరువులో ఎఫ్‌టీఎల్ పరిధిలో ఓ వ్యక్తి మట్టి పోసి, ప్రహరీ నిర్మించడంతో బుధవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి కూల్చివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, కొల్లూర్ ఇన్‌స్పెక్టర్ రవీం దర్, ఇరిగేషన్ ఏఈ సంతోషిణి పాల్గొన్నారు.

పెన్నార్‌లో బీఆర్‌టీయూ జయకేతనం

పటాన్‌చెరు: పెన్నార్ పరిశ్రమలో నిర్వహించిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బీఆర్ టీయూ జయకేతనం ఎగరవేసింది. బుధ వారం పరిశ్రమలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో మొత్తం 508 ఓట్లకు గాను 507 ఓట్లు పోలయ్యాయి. ఇందులో రెండు ఓట్లు చెల్లక పోగా బీఆర్‌టీయూ సంఘానికి 282 ఓట్లు, సీఐటీయూ, ఐఎన్ టీయూసీ ఐక్య కూటమికి 223 ఓట్లు పోలయ్యాయి. 59 ఓట్ల మెజార్టీతో బీఆర్‌టీయూ వరుసగా రెండవసారి ఘన విజయం సాధించింది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో బీఆర్‌టీయూ తరపున సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ అధ్యక్షుడిగా పోటీ చేశారు. యూనియన్ విజ యానికి సహకరించిన ప్రతి కార్మికుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

‘సూచిక’ ఇలా.. దారి తెలిసేదెలా?



కృష్ణాపూర్ మూలమలుపు వద్ద పొదల మధ్య ఉన్న సూచిక బోర్డు

పిచ్చిమొక్కల మధ్యన సూచిక బోర్డులు

- కొన్నిచోట్ల పూర్తిగా వంగిపోయిన వైనం
- అయోమయంలో వాహనదారులు
- ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు



మాచ్నూర్ శివారులో వంగిపోయిన సూచిక బోర్డు

ఝరాసంగం(జహీరాబాద్) రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు ప్రయాణికులకు దారి చూపలేకపోతు న్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. జహీరా బాద్ పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి మూలమ లుపుల వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డుల చుట్టూ పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో సరిగా కనిపించడంలేదు. మరికొన్ని చోట్ల పూర్తిగా వంగి పోయి దర్శనమిస్తున్నాయి. సూచిక బోర్డులను సరి చేయించాలని పలుమార్లు అధికారులకు విన్నవిం చినా పట్టించుకునేనాథుడు కరువయ్యాడని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రమైన ఝరా సంగం మీదుగా జహీరాబాద్ పట్టణానికి నిత్యం నారాయణఖేడ్, నిజామాబాద్, రాయికోడ్, ఆం దోల్, వట్‌పల్లి, అల్లాదుర్గం తదితర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మూలమలుపుల వద్ద ప్రమా దాలు జరగకుండా ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు నేలకు ఒరిగి దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు అయోమయానికి గురవుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సరి చేయించాలి

ప్రధాన రహదారిపై వంగిపోయి ఉన్న సూచిక బోర్డులను సరిచేయించాలి. మూల మలుపు వద్ద ఏర్పాటు చేసిన బోర్డుల చుట్టూ పిచ్చిమొక్కలు పెరగడంతో వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. ఇటీవల ప్రమాదాలు కూడా జరిగాయి. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదు.

– రమేష్, స్థానికుడు, ఝరాసంగం

ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు

దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సం గమేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు వారం రోజుల్లో ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల బ్రహ్మోత్సవాలపై ఉన్నతాధికారులు సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూచిక బోర్డులు సరిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినా నేటికీ సరిచేయలేకపోయారు. ఇప్పటికై నా అధికారులు వెంటనే స్పందించి సూచిక బోర్డు లను సరిచేయించి ప్రమాదాలు చోటుచేసుకోకుం డా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఖేడ్‌లోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు బంజారా ఉద్యోగుల సేవాసంఘం ఆధ్వర్యంలో పెన్నులు, పరీ క్షల ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలను సాధించాలని సూచించారు. బంజారా ఉద్యోగుల సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిపి రాథోడ్, పీఆ ర్టీయూ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, పోమ్యానాయక్, నాయకులు రమేష్‌చౌహాన్ పాల్గొన్నారు.

అర్హులైనవారికి సంక్షేమ పథకాలు..

అర్హులైనవారికి సంక్షేమ పథకాలను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మనూరులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, అంగన్వాడీ కేంద్రం భవనాలను ప్రారంభించారు. మనూరు ఎంపీపీ జయశ్రీ, ఎంపీటీసీ సిద్ధారెడ్డి, వైద్యాధికారులు పాల్గొన్నారు.



విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

కల్హేర్(నారాయణఖేడ్): రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. సిర్గాపూర్‌లో ‘రైతు నేస్తం’పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ పం ట సాగులో రైతులు అధికారులు, శాస్త్రవేత్తల సల హాలు పాటించాలని సూచించారు.ఎంపీపీ మహిపా ల్‌రెడ్డి, ఏడీఏ నూతన్‌కుమార్, ప్రత్యేకాధికారి వెం కటేశ్వర్లు, ఏఓ శశాంక్, ఎంపీటీసీ పీరప్ప, మాజీ సర్పంచ్‌లు మనీష్‌పాటిల్, కృష్ణమూర్తి, స్వప్న, ఏఈఓలు పాల్గొన్నారు.

కూరగాయలు తీసుకొని రోడ్డు దాటుతుండగా..

మోటార్ సైకిల్ ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి

రామచంద్రాపురం(పటాన్‌చెరు) : జాతీయరహదారి దాటుతున్న ఓ వ్యక్తిని మోటార్‌సైకిల్ ఢీకొట్టడంతో చెందిన ఘటన రామచంద్రాపురం పట్టణంలో బుధ వారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం .. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన ఆశయ్య(50) జీవనోపాధి కోసం రామచంద్రాపురం వలస వచ్చాడు. పట్టణంలోని మయూరీనగర్‌లో నివాసం ఉంటూ ఓ హోటల్ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. బుధవారం ఉదయం ఆశయ్య లింగంప ల్లిలోని కూరగాయల మార్కెట్‌కు వెళ్లాడు. తిరిగి ఆటోలో మయూరినగర్‌కాలనీకి రోడ్డు అవతలి వైపు దిగాడు. ఈ క్రమంలో జాతీయ రహదారి దాటుతుం డగా పటాన్‌చెరు నుంచి లింగంపల్లి వైపు వస్తున్న మోటార్ సైకిల్ వేగంగా వచ్చి ఆశయ్యను ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన అతడిని పటాన్‌చెరులోని ప్రభుత్వా స్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదాని కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



తహసీల్దార్ సరస్వతిని సన్మానిస్తున్న మహిళా నాయకులు



సంగారెడ్డి టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళా న్యాయవాదులు

సదాశివపేట(సంగారెడ్డి): మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని తహసీల్దార్ సరస్వతి అన్నారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ సరస్వతి మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నార న్నారు. మహిళల హక్కుల కోసం నడుం బిగిం చాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద, మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మి, సభ్యులు పూలమ్మ, రహిమ, బిపాష, రాధిక, బుజ్జమ్మ, అనసూజ పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్: మహిళలకు సైబర్ చట్టాలపై అవ గాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూ ర్తి ప్రభాకరరావు అన్నారు. జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మొదటి అదనపు జిల్లా జడ్జి సుదర్శన్, రెండో అదనపు జిల్లా జడ్జి కృ ష్ణార్జున, మూడో అదనపు జిల్లా జడ్జి సునీతారవీం ద్రారెడ్డి, నాలుగో అదనపు జిల్లా జడ్జి లావణ్య, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో..

సంగారెడ్డి ఆర్టీసీ డిపో పరిధిలో మహిళా ఆర్టీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడాపోటీలు నిర్వ హించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్‌ఎం ప్రభు లత, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మెడ్వాన్ కార్యాలయంలో...

సంగారెడ్డి: మహిళలకు చట్టాలపై అవగాహన అవ సరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హనుమంతరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలోని మెడ్వాన్ కార్యాలయంలో వివిధ చట్టాలపై గృహ కార్మికు లకు అవగాహన కల్పించారు. సమావేశంలో మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో...

నారాయణఖేడ్: ఖేడ్‌లోని స్థానిక ఆర్టీసీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సూపరింటెండెంట్ రామలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పుష్పపటేల్, గాయత్రి, జయశీల, ఆర్టీసీ మహిళా కండక్టర్లు సంగీత, జనాబాయి, యమున, శోభారాణి తదితరులను స్థానిక ఆర్టీసీ డీఎం మల్లేశయ్య ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ ఉద్యోగులు నందులాల్, పాండు, అంజన్న, నెహ్రూ, రాధాకృష్ణ, సాయిలు, అనిల్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు పట్టణంలో...

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూ డిపోలో ప్రతిభ కనపర్చిన ముగ్గురు మహిళా కండక్టర్లను డిపో మేనేజర్ మురళీధర్ ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మహిళా అవుట్ సోర్సింగ్ కార్మికులను, ఆర్టీసీని ఆదరిస్తూ ఎంపికైన ఇద్దరు మహిళా ప్రయాణికులను సన్మానించారు. కార్య క్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్, ఇషాక్, హెచ్‌సీయూ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయంలో...

పటాన్‌చెరు పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణంలో ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు.

తండాల పరిధిలోనే ఉపాధి పని కల్పించాలి

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని మంచిర్యాల తండా గ్రామ పంచాయ తీలోని తండాల పరిధిలోనే ఉపాధిహామీ పని కల్పించాలని కోరుతూ తండా వాసులు బుధవారం ఎంపీఓ యూసు ఫ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పం చాయతీ పరిధిలోని ఆరు తండాలు దూరంగా ఉండడంతో ఉపాధి పనుల కోసం ఒక తండా నుంచి మరో తండాకు వెళ్లాలంటే నడవలేకపోతున్నామని వాపోయారు. దీంతో ఎక్కడి తండావా సులకు అక్కడే పని కల్పించాలని కోరారు. అదేవిధంగా పని ప్రదేశంలో తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. బంజారా భేరి మండల అధ్యక్షుడు సుభాష్‌నాయక్, నాయకులు పీరు నాయక్, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న దేవయ్య

పటాన్‌చెరు టౌన్: మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ వెం టనే ఏర్పాటు చేసి సంఘం భవనం నిర్మించేందుకు రూ.20 కోట్లు కేటాయించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్య క్షులు కొండ దేవయ్య అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి గత ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా స్పందించి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకోటి రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి, ఉపాధ్యక్షుడు గుండుమొల్ల రాజు, నాయకులు జీతయ్య, సత్యనారాయణ, వెంకటేష్, నర్సింగరావు కృష్ణ, ప్రశాంత్, బుచ్చయ్య, శంకర్, శివతేజ పాల్గొన్నారు.

పార్లమెంట్ స్థానాలు గెలుస్తాం



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి

సంగారెడ్డి: జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు గెలుస్తామని, మోడీ సభ విజయవంతానికి సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలు పునకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు. కార్య క్రమంలో ఆ పార్టీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, రాజశేఖర్‌రెడ్డి, మాణిక్యరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్, జిల్లా అధి కార ప్రతినిధి రాజుగౌడ్, ముత్తిరెడ్డి, విజయ్, ద్వారకా రవి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సర్పంచ్‌ల కృషి మరువలేనిది

పుల్‌కల్(అందోల్) గ్రామాల అభివృద్ధిలో సర్పం చ్‌లు, పంచాయతీ కార్యదర్శుల కృషి మరువలే నిదని ఎంపీపీ చైతన్య విజయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం పుల్‌కల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీఓలు మధులత, జయలక్ష్మితో పలు వురు సర్పంచ్‌లను సన్మానించారు. ఎంపీఓ శ్రీకాం త్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌చారి, మాణిక్‌రెడ్డి, సర్పం చ్‌లు స్వాతి, మాణేయ్య పాల్గొన్నారు.

◆ ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

జిన్నారం(పటాన్‌చెరు): జ్యోతిర్లింగ దేవాలయ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు. జిన్నారం మండల కేంద్రంలో తాంబేలుగుట్ట వద్ద జ్యోతిర్లింగ శివాలయ నిర్మాణంపై చేపట్టాల్సిన చర్యలపై బుధవారం సన్వయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు చర్చించారు. ముందుగా దేవాలయ నిర్మాణానికి సంబంధించిన ఎనిమిది మందితో కూడిన సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. భో జిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆనంద్, శ్రీధర్, రాజేందర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.

◆ రైతు సమస్యల పరిష్కారానికి కృషి

సదాశివపేట(సంగారెడ్డి): మార్కెట్ పరిధిలోని రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ పేర్కొన్నారు. సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కంది కృష్ణ ప్రమా ణస్వీకారం చేసిన సందర్భంగా బుధవారం పట్ట ణంలోని 8వ వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు కంది కృష్ణను సన్మానించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు తుకారంచ, లడ్డు, శంకర్, లయిక్‌బాయి, సత్యనా రాయణగౌడ్, పాష పాల్గొన్నారు.

◆ ఘనంగా స్వయంపాలన దినోత్సవం



జహీరాబాద్ టౌన్: మండలంలోని చిరాగ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యా ర్థులకు పాఠాలను బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లోని రైతువేదికలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్ర మంలో రాయికోడ్, మునిపల్లి, వట్‌పల్లి మండలా లకు చెందిన వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులు వ్యవసాయ అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చేసే కృషిని కాన్ఫరెన్స్‌లో వివరించగా రైతులు శ్రద్ధగా విన్నారు.

ఆధునిక సాంకేతికతపై అవగాహన

కొండాపూర్(సంగారెడ్డి): రైతులకు ఆధునిక సాంకే తిక విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ అవగాహన సదస్సును బుధవారం కొండాపూర్ రైతువేదికలో వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రవణ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధా నలపై ఆహగహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

◆ స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన

సంగారెడ్డి అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం రిసోర్స్ పర్సన్‌గా ఆశిష్‌కుమార్ కిర్సాగర్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీ ష్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో కళా శాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ హుమేరా సఈద్, ముఖ్య అతిథులు శ్రీవేణుగోపాలకృష్ణ, షానవాజ్ అశోక్, మల్లిక, సంధ్యారాణి, సుజాత, ఖలీముద్దీన్ పాల్గొన్నారు.

◆ ఎంపీ బీబీపాటిల్‌ను కలిసిన మందకృష్ణ మాదిగ



జహీరాబాద్: ఎంపీ బీబీపాటిల్‌ను ఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కలిశారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో కలిశారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా టికెట్‌ను దక్కించుకున్నం దుకుగాను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం మందకృష్ణ మాదిగను ఎంపీ బీబీ పాటిల్ శాలువాతో సన్మానించారు.

◆ సంగారెడ్డిఆర్డీవోగా వసంత కుమారి

సంగారెడ్డి: సంగారెడ్డి ఆర్డీవోగా వసంతకుమారి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ ఉన్న రవీందర్‌రెడ్డి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

◆ ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): ఉపాధిహామీ కూలీలకు బకాయిలను చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కమిటీ ఆధ్వర్యంలో కోల్కూర్, నిజాంపూర్ ,తిమ్మన్నగూడ గ్రామాల్లో పర్యటించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సెల్వరాజ్, సంతో షమ్మ, పెంటయ్య, నాగరాజు, హుస్సేన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ 9న శివరాత్రి మ్యూజికల్ నైట్

సదాశివపేట(సంగారెడ్డి): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 9వ తేదీన రాత్రి శివరాత్రి మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణశివ రాజ్‌పాటిల్ పట్టణంలోని గాంధీచౌక్‌వద్ద మ్యూజి కల్ నైట్ నిర్వహించేందుకు బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు కౌన్సిలర్లు గాంధీచౌక్ వద్ద స్థల పరిశీ లన చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు శివరాజ్‌పాటిల్, కౌన్సి లర్లు పాల్గొన్నారు,

◆ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

పటాన్‌చెరు టౌన్: వాహనాదారులు ట్రాఫిక్ నిబం ధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పటాన్ చెరు ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రస్తుత ట్రాఫిక్ సీఐ రామకృష్ణా రెడ్డి బదిలీపై హైదరాబాద్ సీసీఎస్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో సంగారెడ్డి జిల్లా కంగ్టి సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రవణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.

◆ సంగారెడ్డి పట్టణ టౌన్ సీఐగా భాస్కర్

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి పట్టణ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ శ్రీధర్‌రెడ్డి బదిలీపై కొడంగల్ సర్కిల్ సీఐగా వెళ్లారు. సంగారెడ్డి ఎస్‌బీ నుంచి నూతన సీఐగా భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు.

◆ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వట్‌పల్లి(అదంలో): మండల పరిధిలోని కేరూర్‌లో సీసీ రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణ పనులను యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్‌గౌడ్ ప్రారంభించారు. నాయకులు కార్తీ క్‌గౌడ్, చెన్నగౌడ్, ప్రభు పాల్గొన్నారు.

◆ జనచైతన్య సైకిల్ యాత్ర ప్రారంభం



కల్హేర్(నారాయణఖేడ్): ప్రజా సమస్యల పరి ష్కారం కోసం కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ గుర్రప్ప మశ్చేందర్ జనచైతన్య యాత్రను బుధవారం చేపట్టారు. సిర్గాపూర్ మండ లంలోని అంతర్‌గాంలో కరణ్ గజేంద్ర ఆశ్రమంలో పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరి ధిలోని గ్రామాల్లో సైకిల్ యాత్రను ప్రారంభిం చారు. మొదటిరోజు బొక్కస్‌గాం, నల్లవాగు, సిర్గా పూర్, కడ్పల్, లక్ష్మణ్‌నాయక్ తండా మీదుగా 100 మందితో కలిసి సైకిల్ యాత్ర కొనసాగించారు. నిరుద్యోగం, పారిశ్రామిక, మార్కెటింగ్, రహదా రులు, రైల్వే తదితర అంశాలపై ప్రజలతో కలిసి పోరాటం చేస్తానని మశ్చేందర్ తెలిపారు. ఆయన వెంట కల్హేర్ ఎంపీపీ సుశీల అంజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.